# ఇసుక మాఫియాను అరికట్టాలి

**మండల సభలో ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి**

గార్ల, మార్చి 22 : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముసుగులో కొందరు నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సీతంపేట ఎంపీటీసీ సభ్యురాలు గుండెబోయిన నాగమణి మండల అధికారులు, ఎంపీపీని నిలదీశారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీతంపేట పంచాయతీ అంకన్నగూడెంలో ఇద్దరు పసి పిల్లలకు విషం పెట్టి చంపిన తల్లిదండ్రులను అరెస్టు చేయడంలో పోలీస్ శాఖ విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో రోజురోజుకూ కరెంటు కోతలు పెరుగుతున్నాయని, సాగు నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మండల ఏఈ మహేంద్రబాబును నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఎంపీడీవో మంగమ్మ మండల సమావేశం నిర్వహించడం విడ్డూరం ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నాగమణి డిమాండ్ చేశారు. సంతకాలు సేకరించి సమావేశాన్ని వాయిదా వేయాల్సి ఉండగా, సమావేశం నిర్వహించారని అన్నారు. ఈ క్రమంలో విద్యుత్ ఏఈ నివేదిక చదువుతుండగా జీరో బిల్లులపై ఎంపీటీసీ వెంకట్‌లాల్, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో 30 నిమిషాలపాటు సభలో గందరగోళం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టు నాగరాజు, ఎంపీడీవో మంగమ్మ, వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ హనుమంతరావు, డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, నీటిపారుదల ఏఈ వంశీ, ఎంపీటీసీలు శీలంశెట్టి రమేశ్, దనియాకుల రాజకుమారి, సుగుణాదేవి, పరంగేస్, ఐసీడీఎస్ పీడీ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు



మండల సమావేశంలో మాట్లాడుతున్న నాగమణి

## పీహెచ్‌సీల్లో తనిఖీలు

గూడూరు, మార్చి 22 : ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష్ వైద్యులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని తీగలవేణి పీహెచ్‌సీ సెంటర్, అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధిలోని మచ్చర్ల, గూడూరు -1, గూడూరు-2, సబ్‌సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం అంబరీష్ మాట్లాడుతూ.. పీహెచ్‌సీల్లో జాతీయ కార్యక్రమాలను అమలు చేయాలని, అన్ని రికార్డులు మెయింటేన్ చేయాలన్నారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, వైద్యులు రాంబాబు, యమున, సిబ్బంది లవరాం, కోమల, లోక్యా, గణేశ్, శ్రీనివాస్, ఉదయ శ్రీ, రమేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డాక్టర్ అంబరీష్

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-3** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బొడ్డుపల్లి మధుమోహన్,** S/o : **బొడ్డుపల్లి వెంకన్న, వయస్సు :** 26 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 2-180, ఎర్లర్ల, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** పురపాలక సంఘం మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్ రెవిన్యూ జిల్లా మహబూబాబాద్, జిల్లా & జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల ఆనంతారం రెవిన్యూ గ్రామమునకు చెందిన సర్వే నెం. 40/A మింజమలే ప్లాట్ నెం. 13 (పార్ట్) లోని ఖాళీ స్థల విస్తీర్ణం : 120.00 చ॥గ॥లు, సమము : 100.33 చ॥మీ॥లు, సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు, **డాక్యుమెంట్ నెం.9551/2023,** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు :** 30 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.06 మరియు 05లలోని స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 04లోని స్థలము, **దక్షిణము :** ప్లాట్ నెం. 13 (పార్ట్)లోని స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-3** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గండమాల ప్రభాకర్ రావు,** S/o : **ఈశ్వరయ్య, వయస్సు :** 30 సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగి, **నివాసం :** ఇ.నెం. 7-21-204, రాజీవ్ గృహకల్ప, పోచంపల్లి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితి బలపాల, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు, మరియు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలగల బలపాల రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 170/A మింజమలే ప్లాట్ నెం. 25లోని ఖాళీ స్థలము విస్తీర్ణం : 122.66 చ॥గ॥లు, సమము : 102.56 చ॥మీ॥ సదరు స్థలములో ఎలాంటి నిర్మాణాలు లేవు, ఏ వార్డు బ్లాకునకు సంబంధించినది కాదు. **డాక్యుమెంట్ నెం. 2380/2014,** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు :** 30 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.29, **ఉత్తరం :** ఇతరుల భూమి, **దక్షిణము :** ప్లాట్ నెం. 26.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, గుర్రప్పతండ, ఎర్లర్ల గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి బానోతు బాలు, తండ్రీ: స్వామి, నివాసం: గుర్రప్ప తండ, ఎర్లర్ల, మండలం మరిపెడ, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 4384/2023, తేదీ: 06-04-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

**షెడ్యూలు ఆస్తి:** మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇంటి నెం. 6-1-108/75 గల రేకుల కప్పు గృహం విస్తీర్ణం: 167 చ.గ.లు సమము 141.30 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 18 ఫీట్ల మున్సిపల్ రోడ్డు, పడమర: తప్పెట్ల బ్రహ్మం గృహము, ఉత్తరం: 40 ఫీట్ల మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వెంపటి రాములు గృహము.
తేది: 22-03-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ జానీబీ,** W/o : **జానిమియా, వయస్సు :** 35 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** తట్టుబల్లి మండలం, కురవి, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితీ అబ్బాయిపాలెం, మండలం, మండల పరిషత్తు మరిపెడ జిల్లా, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల అబ్బాయిపాలెం గ్రామములోని సర్వే నెం. 398 మింజమలే ప్లాటు నెం.35 లోని ఖాళీ స్థలము విస్తీర్ణం 166.66 చ॥గ॥లు, సమము 139.35 చ॥మీ॥ సదరు స్థలంలో ఎలాంటి నిర్మాణములు లేవు, ఏ వార్డు బ్లాకుకు సంబంధించిన కాదు, **డాక్యుమెంట్ నెం. 1236/2011,** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు :** ఇతరుల భూమి, **పడమర :** 20 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 36, **దక్షిణం :** ప్లాట్ నెం. 34.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **ADELLY SURESH, S/o. ADELLY SANJEEVAIAH** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India, have Changed My Name from **ADELLY SURESH** to **ADELLY SURESH REDDY, S/O. ADELLY SANJEEVAREDDY** (New Name), in all my Records. NTW-00

**CHANGE OF NAME**
★I, **ADELLY SANJEEVAIAH, S/o. ADELLY NARSIMHA REDDY** (Old Name), R/o. H.No. 1-02, Regonda Village & Mandal, Jayashankar Bhupalpally Dist.- 506348, T.S., India. have Changed My name from: **ADELLY SANJEEVAIAH** to **ADELLY SANJEEVA REDDY, S/O. ADELLY NARSIMHA REDDY** (New Name), in all my Records. NTW-00

**CHANGE OF NAME**
★I, **ZUBEIDA BEGUM, W/O. MOHAMMAD KHAJA MOINUDDIN,** R/o. H.No. 20-11-161, Hussenialam, Middile Fort, Warangal, T.S.- 506002, India. have Changed My Name to **ZUBEDA BEGUM** and solemnly declare. NTW-00

**WANTED**
jobs Apply Now!
★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523. NTW-321500

**ఉచిత వైద్య శిబిరం**
★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546. NTW-322934

**HMDA & RERA PLOTS**
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

## విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

నర్సింహులపేట, మార్చి 22: మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని ప ల రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. శాంతి భద్రతలను కాపాడేలా పని చేయాలని సూచించారు. డీఎస్పీ సురేశ్, సీఐ సంజీవ్, ఎస్సైసతీశ్ తదితరులు పాల్గొన్నారు.
చిన్నగూడూరు: పోలీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక పీఎస్‌ను ఆయన ఆకస్మికం గా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గుండంరాజుపల్లి ప్రభు త్వ పాఠశాలలో నిర్వహించనున్న ఎన్నికల పో లింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా గ్రామాల్లో చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్పీ సురేశ్, సీఐలు హాతి రాం, బాలాజీ, ఎస్సై జాన్సి తదితరులు ఉన్నారు.

నర్సింహులపేట: మొక్క నాటుతున్న ఎస్పీ రామ్‌నాథ్ కేకన్

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

దంతాలపల్లి, మార్చి 22 : రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యా విధానంలో అనుసరించే విధానాల్లో లోపాలను ఎత్తిచూపుతూ ఉపాధ్యాయుల సమస్యల పారిష్కారం కోసం టీపీటీఎఫ్ ముందుండి పోరాడుతుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీపీటీఎఫ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొన్ని మాట్లాడారు. పాఠశాలలకు ఎలాంటి సంబంధం లేని మహిళా సంఘాలను ఎస్ఎంసీ చైర్మన్‌గా నియమించడం సముచితం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌గుప్తా, నర్సింహరావు, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, వేణుగుపాల్, క్రాతికుమార్, రమేశ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

మొక్కలు చెల్లించుకుంటున్న జడ్పీటీసీ రమ, వైస్ఎంపీపీ వీరభద్ర

## 'జలిదేవి'కి భక్తులు మొక్కులు

గంగారం, మార్చి 22 : మండలంలోని బావురుగొండ గ్రామంలో కొలువైన వజ్జ వంశీయుల ఇలవేల్పు బంగారు వజ్జయ్య, జలిదేవి జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. రెండు రోజులపాటు వజ్జ వంశీయులు ఆదివాసీ గిరిజన సంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించారు. ఆలయ పూజరులు దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, రాత్రి వేళల్లో గిరిజన వేషధారణతో డప్పుచప్పుళ్ల నడుమ వజ్జ వంశీయులు నృత్యం చేశారు. దేవతకు ఇష్టమైన నైవేద్యం పెట్టారు. శుక్రవారం చివరి రోజు భక్తులు దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం దేవత వనప్రవేశంతో జాతర ముగుస్తుందని ఆలయ పూజరులు వజ్జ వెంకటేశ్వర్లు, సారంగపాణి తెలిపారు. జడ్పీటీసీ ఈసం రమ, వైస్ ఎంపీపీ వీనభద్ర, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, భక్తులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

చిన్నగూడూరు, మార్చి 22 : ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఎంపీటీసీ ఉదయమ్మ, బాల వికాస మండల కో ఆర్డినేటర్ ఉపేంద్ర సూచించారు. మండలంలోని ఉగ్గంపల్లిలో అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా బాల వికాస ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి, గ్రామస్తులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించారు. నాయకులు కొమిరెల్లి, బాల వికాస బాధ్యులు వరలక్ష్మి, ఉపేంద్ర, సరళ, సునీత, రమాదేవి తదితరులు ఉన్నారు.

**నీటి సంరక్షణ ప్రతి పౌరుడి విధి**

మహబూబాబాద్ రూరల్: నీటి సంరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని అమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాపాధ్యాయుడు కళ్లెం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని అమనగల్ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా నీటి కొరత ఉందని, దానిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ జల సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన పట్టణమైన బెంగళూరులో నీటిని సంరక్షించకపోవడం వల్లే ప్రజలు అల్లాడుతున్నారని, అలాంటి పరిస్థితులను తెచ్చుకోవద్దని సూచించారు. ఉపాధ్యాయులు వెంకన్న, జనార్దన్, శశిధర్, యుగేంధర్, లింగన్న, సందీప్ పాల్గొన్నారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారంలో జల వనరుల పొదుపు దినోత్సవం సందర్భంగా బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీటి పొదుపు, ఆరోగ్య రక్షణ, పరిశుభ్రతపై వ్యాచరచన పోటీలను శుక్రవారం నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు సూకన్య, యాకలక్ష్మి, స్వర్ణలత పాల్గొన్నారు.

**జలవనరులను భవిష్యత్ తరాలకు అందించాలి**

పెద్దవంగర: జలవనరులను భవిష్యత్ తరాలకు అందించాలని నోడల్ హెచ్ఎం బీ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విధిగా ప్రకృతి సంపదైన నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, తాళీ పాషా, అంజయ్య, యాకన్న, శ్రీధర్, గౌరీశంకర్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

## గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

గూడూరు, మార్చి 22 : గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ అజ్మీ అన్నారు. శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడూరు, మట్టెవాడ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల బాధ్యులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలన్నారు. ఆరు నెలల నుంచి సంవత్సరంపాటు తల్లిపాలు పిల్లలకు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, సంధ్య, కళావతి, చైతన్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి**

నర్సింహులపేట: గర్భిణులు, బాలితలు పౌష్టికాహారం తీసుకోవాలని మరిపెడ సెక్టార్ సీడీపీవో శిరిష సూచించారు. మానుకోట పోషణ పక్వాడాలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన నర్సింహులపేటలో గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం చిరుధాన్యలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. సూపర్ వైజర్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు లలిత, శ్రావణి కుమారి, సరోజన, సుహాసిని, విజయ ఉన్నారు.

గూడూరు: గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు

## జాతీయస్థాయి ఫొటో గ్రఫీ పోటీల్లో ఫకృద్దీన్ ప్రతిభ

మరిపెడ, మార్చి 22 : జాతీయ ఫొటోగ్రఫీ పోటీల్లో మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రముఖ ఫొటో గ్రాఫర్ ఫకృద్దీన్‌కు జాతీయ స్థాయి పురస్కారంతో పాటు బంగారు పతకం పొందారు. హైదరాబాద్‌లో మూడు రో జులుగా ఫెరడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ, పీఎంపీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ జాతీయ స్థాయిలో పోటీ ల్లో పలు రాష్ట్రాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. కాగా, ఈ పోటీల్లో కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రాంగణంలో శివసత్తిని తీసిన ఫొటో జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఫకృద్దీన్ తెలిపాడు. జాతీయస్థాయిలో బంగారు పతకం గెలుపొందండం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ఫకృద్దీన్

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గార్ల, మార్చి22: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని, వాటి యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గురువారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ముల్కనూర్ నుంచి వస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గార్లకు చెందిన ట్రాక్టర్ యాజమాని సయ్యద్ సలీం, గోపాలపురానికి చెందిన మరో యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కాల్వలో కొట్టుకొచ్చిన మృతదేహం

కేసముద్రం, మార్చి 22 : మండలంలోని కల్వల శివారులో డీబీఎం-48 కాల్వలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది. స్థానిక రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతున్నది. ఎక్స్‌కవేటర్ సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కాల్వ సమీపంలోనే పోస్టుమార్టం నిర్వహించి గుంత తీసి పూడ్చిపెట్టారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెద్దవంగర, మార్చి 22 : ఓటు హక్కు ఎంతో విలువైందని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ మహేందర్, నోడల్ హెచ్ఎం శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటు వినియోగం, హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, ఉపాధ్యాయులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేయాలి

పెద్దవంగర, మార్చి 22 : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో యువకులంతా పని చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేశ్ కోరారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో యూత్ మండల పార్టీ అధ్యక్షుడు హరికృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ముందు కెళ్లి పార్లమెంట్ స్థానాలను గెలిపించుకోవాలన్నారు.

## ఏవీఎస్‌కు ఘన నివాళి..

తొర్రూరు, మార్చి 22 : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి పోరాటాలు చేయడమే ఉపాధ్యాయ ఉద్యమ నేత, అమరజీవి అప్పారి వెంకటస్వామికి ఘనమైన నివ